క్లుప్తంగా

ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడిగా బిస్మిల్ల



షేక్ బిస్మిల్లకు నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి

త్రిపురారం : ఐఎన్‌టీయూసీ త్రిపురారం మండల అధ్యక్షుడిగా మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఉద్యోగి షేక్ బిస్మిల్ల నియమితులయ్యారు. సోమవారం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు షేక్ బిస్మిల్లకు నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు బిస్మిల్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, అంబటి సోమయ్య, స్కైలాబ్ నాయక్, బహునూతుల నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లు పెంచాలి

వేములపల్లి : గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లను పెంచి దివ్యాంగులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నాగయ్య అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ అధి కారంలోకి రాగానే పింఛన్లను దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.4వేలు పెంచుతామని చెప్పి 8నెలలు దాటినా ఇప్పటివరకు పెంచకపోవడంతో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలన్నారు.

గీత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

చింతపల్లి : మండలంలోని వింజమూరు గ్రామ కల్లుగీత పారిశ్రామిక సంఘాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాచారం జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా యాచారం కాటమయ్య గౌడ్, కార్యదర్శిగా వీరమల్ల చిన్న వెంకటయ్య గౌడ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్ గారు పాల్గొన్నారు.


లయన్స్‌క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న వనం భిక్షమయ్య, క్లబ్ సభ్యులు

దేవరకొండ : లయన్స్ క్లబ్, సహస్ర సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆ క్లబ్‌ల అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ, సిరందాసు శివ పార్వతి అన్నారు. సోమవారం లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ వనం భిక్షమయ్య పుట్టినరోజు సందర్భంగా 20మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనం భిక్షమయ్య, సముద్రాల ప్రభాకర్, చిలుకూరి నిరంజన్, దాచేపల్లి రాధాకృష్ణ, వనం యాదమ్మ, గాజుల ఉషారాణి, చేరిపల్లి జయలక్ష్మి, తదితరులున్నారు.

పూరాతన శివాలయంలో ప్రత్యేక పూజలు



పూరాతన శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నందిపాడు గ్రామంలో సోమవారం శ్రావణమాసం కార్యక్రమంలో భాగంగా 150 ఏళ్ల క్రితం పూరాతన విగ్రహం ఇటీవల బయటపడింది. గత ఐదు సోమవారాలుగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ఎంతో పవిత్రమైన శివలింగానికి ప్రత్యేక ఆలయం నిర్మించాలని భక్తులు కోరుతున్నారు. ఈ ప్రత్యేక పూజలను నిర్వహించిన వారిలో వనం మదన్‌మోహన్ దంపతులతో పాటు నాగిరెడ్డి, సత్యనారాయణ, నర్సింహాచారి, బానునాయక్, ధనావత్ భాస్కర్, మేగావత్ సేవా, ధనావత్ జేత్రం తదితరులున్నారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు



కంకరతేలి అధ్వానంగా యల్లాపురంతండా - చెక్కోలంతండా రహదారి



డొక్కలబావితండా- నేతాపురం రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

- కంకరతేలి ప్రమాదకరంగా ఉన్న రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



గుంతలమయంగా కొంపల్లి-సుంకిశాలతండా రహదారి



తిరుమలగిరిలో..

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని గ్రామీణ రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. ఈ రహదారులపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. కిలోమీటర్ల కొద్ది కంకర తేలి గుంతలు గుంతలుగా ఏర్పడటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాలకు ఈ గుంతలు కూడా నీటితో పూర్తిగా నిండిపోవడంతో గుంతలు ఎంత లోతు భాగాన ఉన్నదో కూడ తెలియడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. మండలంలోని యల్లాపురంతండా నుంచి చెక్కోలం తండా వెళ్లే రహదారి సుమారు రెండు కిలోమీటర్ల వరకు పూర్తిగా కంకరతేలి ప్రమాదకరంగా తేలి అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు మీద ప్రయాణిస్తే ప్రమాదాలకు గురవుతుండటంతో పాటు, వాహనాలు కూడా పాడవుతుండటంతో కృష్ణపట్టి గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు, మండల కేంద్రం నుంచి కృష్ణ పట్టి గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు నెల్లికల్లు ఎక్స్‌రోడ్డు మీదుగా వస్తున్నారు. దీంతో మండల కేంద్రానికి రావాలంటే ఇరవై కిలోమీటర్లు చుట్టూతిరిగి రావాల్సి వస్తుందని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొంపల్లి నుంచి సుంకిశాలతండాకు వెళ్లే రహదారి కూడా పూర్తిగా కంకరతేలి అడుగుకో గుంత అన్నట్లు తయారైంది. ఈ తండా ప్రజలు కూడా ఈ దారిపై ప్రయాణం చేయాలంటే జంకుతున్న పరిస్థితి. ఈ తండా నుంచి కూలీలు కూలి పనులకు ఇతర ప్రాంతాలకు ఆటోల ద్వారా ఎక్కువగా వెళ్తుంటారు. తండా గుట్ట పైన ఉండటంతో తండాకు వెళ్లాలంటే గట్టు మధ్యలో నుంచి మూలమలుపులుగా వెళ్లాల్సి ఉంటుంది. దారి బాగుంటేనే ఈ దారిపై వెళ్లడం కష్టమని, అలాంటిది ఈ అధ్వానమైన దారిపై వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదని తండావాసులు పేర్కొంటున్నారు. డొక్కలబావితండా నుంచి నేతాపురం వెళ్లే రదహారి కూడా గుంతలు గుంతలుగా ఏర్పడింది. మండల కేంద్రంలోని శ్రీనివాస పంక్షన్‌హాల్ వద్ద రోడ్డు మరమ్మతులకు గురికావడంతో అక్కడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖా అధికారులు స్పందించి రోడ్లుకు మరమ్మతులైనా చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మూఢనమ్మకాలపై పోలీస్ కళాజాత

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలో సోమవారం రాత్రి పోలీస్ కళాబృందతో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ మత్తు, మాదక ద్రవ్యాల వలన జరిగే నష్టాల గురించి పోలీస్ కళాజాత ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా మత్తు, మాదకదద్రవాలు అమ్మితే సమాచారం, ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగార్జున, విక్రమ్, నాగయ్య, అంజి, కళాబృంధం సభ్యులు హుస్సెన్ తదితరులున్నారు.



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

హన్యానాయక్‌కు యునివర్సల్ ఐకాన్ అచీవర్ అవార్డు



అవార్డుతో ధీరావత్ హన్యానాయక్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని దుబ్బ తండాకు చెందిన ఫెయిత్ బంజారా అనాథా ఆశ్రమ నిర్వాహకుడు ధీరావత్ హన్యా నాయక్‌కు యునివర్సల్ ఐకాన్ అచీవర్ అవార్డును పాల్ నారులా అకాడమి తాయిలాండ్ సంస్థ అందజేసింది. ఈనెల 24న న్యూ ఢిల్లీలో ఆ అవార్డును హన్యానాయక్ అందుకున్నాడు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు. ఈ యునివర్సల్ ఐకాన్ అచివర్ అవార్డును ఆ సంస్థ ప్రతినిధులు డాక్టర్ రాజ్‌కుమార్, శంకర్, మహాలక్ష్మిలు అందజేశారు. అవార్డును అందించిన ఈ సంస్థకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

మాదకద్రవ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

నల్లగొండ రూరల్: మాదక ద్రవ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు అన్నారు. నల్లగొండ మండలంలోని నర్సింగ్‌బట్లలో సోమవారం గ్రామస్తులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి తీసుకున్న వ్యక్తుల ద్వారా కుటుంబానికి, సమాజానికి చెడు జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తన, అలవాట్లను గమనించాలన్నారు. మాదకద్రవ్యాలు, గంజాయికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, నరసింహస్వామి, బల్లెం ప్రవీణ్‌కుమార్, తిరుమల సత్యనారాయణ, ముక్కామల్ల శేఖర్, కోడి శంకర్‌యాదవ్, తిరుమల శంకర్, ఎడ్ల నాగరాజు, రాము, చామకూరి అశోక్, బొల్లగోని నాగరాజు, గణేశ్, నరసింహ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

వేములపల్లి(మాడుగులపల్లి): డీ 40 కాల్వ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామానికి చెందిన రైతులు డీ 40 కాల్వలో దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాల్వ ద్వారా నీటిని విడుదల చేయకపోవడంతో తాము వేసుకున్న పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, కలెక్టర్‌కు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి డీ40 కాల్వ ద్వారా నీటిని విడుదల చేయకపోతే ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కొడూరు శ్రీను, కొడదల నాగేష్, వెంకటనర్సయ్య, శ్రీను, సైదులు, యాదయ్య, రాజేష్ పాల్గొన్నారు.



డీ 40 కాల్వలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



పవర్ ప్లాంట్ పరిసరాల్లో విత్తనాలు చల్లుతున్న గాంధీనగర్ యువత

మిర్యాలగూడ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని గాంధీనగర్ యువత అన్నారు. సోమవారం దామరచర్లలోని థర్మల్ పవర్‌ప్లాంట్ పరిసరాల్లో లక్ష విత్తనాలను చల్లి వారు మాట్లాడారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో తాము వేసవిలో సేకరించిన మామిడి, నేరేడు, సుబాబ్, పొగడ విత్తనాలను చల్లినట్లు తెలిపారు. చెట్లను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి వర్షాపాతం తగ్గుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేవా అవార్డు గ్రహీత అవిరెండ్ల సందీప్‌కుమార్, దైద శ్రీనివాస్, ఉబ్బపల్లి పవన్, కందిగంటి రాజా, రోహిద్, ప్రశాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



మిర్యాలగూడ టౌన్ : ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు



దేవరకొండ : మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : మదర్ థెరిస్సా జయంతి వేడుకలను సోమవారం పాస్టర్ ఫెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షుడు బండారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పతి సూపరింటెండెంట్ డాక్టర్ సమ్మద్, ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు ఆనంద్‌పాల్, ఎల్వీ, ఉపాధ్యక్షులు యాకుబ్, క్రీస్తుదాసు, డెవిడ్‌రాజు, స్టిఫేన్, ఏలియా, దావీద్, కృష్ణ, సైదులు ఉన్నారు.

దేవరకొండ : మదర్ థెరిస్సా 114వ జయంతి వేడుకలను సోమవారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మీ, జగన్, రాము, శ్రీధర్, మోహన్ పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం



పూర్తిగా దగ్ధమైన గుడిసె

డిండి: విద్యుత్ సరఫరాకావడం లేదని మరమ్మతులు చేపడుతున్న క్రమంలో కరెంట్ షార్ట్‌సర్క్యూట్‌కు గురికావడంతో ప్రమాదవశాత్తు పూరి గుడిసె నిప్పంటుకోని పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన సోమవారం మండల పరిధిలోని ప్రతాప్‌నగర్‌లో చోటు చేసుకుంది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ప్రతాప్‌నగర్ గ్రామానికి చెందిన సారిక ఎల్లయ్య గ్రామ శివారులోని తన వ్యవసాయం పోలంలో ఏర్పాటు చేసుకున్న గుడిసెలో తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. గుడిసెలో విద్యుత్ లైటు వెలగకపోవడంతో సోమవారం మధ్యాహ్న సమయంలో మరమ్మతులు చేపట్టారు. ఈ క్రమంలో కరంట్ తీగలు సర్క్యూట్‌కు గురికావడంతో గుడిసెకు నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. దీంతో ఎల్లయ్య చుట్టు పక్కల ప్రజలతో కలిసి నీటితో మంటలను ఆర్పే సరికి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. డిసెలో ఉన్న ఇంటి సామగ్రితోపాటు నిత్యావసర సరుకులు, నిల్వ ఉంచిన బియ్యం, రూ. 40వేల నగదు కాలిపోయాయి. ఈ ప్రమాద ఘటనలో మొత్తం రూ.1.50 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని, నిరుపేద కుటుంబానికి చెందిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. సోమవారం సెలువు దినం కావడంతో విచారణకు ఘటనా స్థలానికి రెవెన్యూ అధికారులెవరూ రాలేదని సమాచారం తెలిసింది.

సీఎం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

నల్లగొండ టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఒక ఫౌండేషన్‌కు అప్పగించాలనే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలె సత్యనారాయణ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.పది వేల వేతనం, గుర్తింపు కార్డులు, ప్రొసీడింగ్ ఆర్డర్స్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కరీమున్నీసా, అద్దంకి నరసింహ, మహేశ్వరి, దేబోరా, ముత్యాలు, కృష్ణమ్మ, నిర్మల, అండాలు, చంద్రశేఖర్, కె.పద్మ, మాధవి పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక



మిర్యాలగూడ : కృష్ణాష్టమి వేడుకల్లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



మిర్యాలగూడ టౌన్ : శ్రీసాయిదత్తా ఆశ్రమంలో..



పెద్దవూర : ర్యాలీ నిర్వహిస్తున్న యాదవ సంఘం నాయకులు

మిర్యాలగూడ : పండుగలు సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. శ్రీకృష్ణుడి జన్మాష్టమి విశిష్టతను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఉట్లు కొట్టే కార్యక్రమంలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు, /జ్ఞానానికి ప్రతీకలు అని అన్నారు. మిర్యాలగూడలో యాదవ సంఘం భవనాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, దూదిమెట్ల బాలరాజుయాద్, యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుడిపాటి కోటయ్య, సర్నాల వెంకన్న, శ్రీనివాస్, అశోక్, మహేష్, గౌని రాజారమేష్, లోడంగి గోవర్ధన్, పరమేష్, రవి, లింగరాజు, వంశీ పాల్గొన్నారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, రాధా, గోపికల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భక్తులు తధితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వేడుకలను నిర్వహించారు. చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషాధారణలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని రైల్వే కాలనీలోని శ్రీ సాయి దత్తాశ్రమంలో సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా అనఘాష్టమి వ్రతాలు, శ్రావణ మాసం అష్టమి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో నాగసాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకాలు, సాముహిక వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట్ల నరేందర్, మట్టయ్య, సోమయ్య, పందిరి సత్యనారాయణ, జగన్నాథరావు, జానకిరాముడు, రవి కిరణ్, విక్రం, వెంకన్న, అంజిబాబు, అరుణ, భాగ్యలక్ష్మి, పద్మ, చంద్రకళ, కళ్యాణి, భవానీ, శారధ తదితరులున్నారు.

పెద్దవూర : మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో డప్పువాయిద్యాలతో బాణసంచా కాల్చుతూ యాదవులు ర్యాలీ నిర్వహించారు. వెల్మగూడెం, గర్నెకుంట, ఊట్లపల్లి, పులిచర్ల, తెప్పలమడుగు, లింగంపల్లి, తుంగతూర్తి, చలకుర్తి తదితర గ్రామాలలో ఉట్లను కొట్టారు. కుల,మతాలకు అతీతంగా చిన్నారులను చిన్ని కృష్ణుడు, రాధా వేషధారణలో ప్రత్యేకంగా అలంకరించారు.

డిండి : శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెన్నకేశవ ఆలయంలో కృష్ణుడి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్వామి వారి డోలారోహణ కార్యక్రమం ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో చిన్నారులు ధరించిన శ్రీకృష్ణుడు, గోపికలు వేషాధరణలో ఆడిన ఆటలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

అలరించిన గోపిక, శ్రీకృష్ణులు

'సాక్షి' ఆహ్వానానికి విశేష స్పందన వచ్చింది. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని చిన్నారులను గోపికలు, శ్రీ కృష్ణుడిగా అలంకరించి పంపించాలని తల్లిదండ్రులను కోరగా తమ బుజ్జాయిలను అందంగా ముస్తాబు చేసి ఫొటోలను వాట్సాప్‌లో పంపించారు. చిన్నారులు వేషధారణలో అలరించారు.



చిన్ని వియాన్ష్, పెద్దవూర



తిరుమలగిరి : కృష్ణుడు, గోపికల వేషాధారణలో చిన్నారులు



పోలోజు హన్వితచారి, గుర్రంపోడు



జశ్విత, శివాని, హాలియా



అన్విత, మిర్యాలగూడ



హిమవర్షిని, పులిచర్ల



అక్షర, మిర్యాలగూడ



సిద్ధూ, నాగార్జునసాగర్



మనస్వి, గుర్రంపోడు



హృదయ్, నిడమనూరు



నికష, నేతాపురం



అర్జున్, దేవరకొండ



పసుల అయాన్ష్ రామ్, పెద్దదేవులపల్లి